Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 50 | హైదరాబాద్ | 11 సోమవారం, నవంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-




# మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ మేనిఫెస్టో






## నవంబరు 20న మహారాష్ట్రలో ఎన్నికలు

- హామీలతో హోరెత్తిస్తున్న ప్రధాన పార్టీలు
- వృద్ధుల పెన్షన్ రూ.2,100కి పెంచుతామని బీజేపీ హామీ
- యువతకు 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అమిత్ షా వెల్లడి
- రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు

నవంబర్ 10(తెలంగాణ వీణ )

మహారాష్ట్రలో ఎన్నికల కుంపటి బాగా రగులుకుంది. ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల హామీలతో హోరెత్తిస్తున్నాయి. తాజాగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్ర ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేశారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో మేనిఫెస్టోను ఆవిష్కరించారు.ఈ సభలో కేంద్రమంత్రి పియూష్ గోయల్ , మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, ముంబయి బీజేపీ అధ్యక్షుడు ఆశిష్ షేలార్ తదితరులు పాల్గొన్నారు.కాగా, ఈ మేనిఫెస్టోలో... మహారాష్ట్రలో వృద్ధుల పెన్షన్ ను రూ.2,100కు పెంచుతామని తెలిపారు. మహారాష్ట్రలో యువతకు 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని పేర్కొన్నారు. మహారాష్ట్రలో స్కిల్ సెన్సస్ చేపడతామని అమిత్ షా వెల్లడించారు. మహిళల లఖ్ పతి దీదీ పథకాన్ని మరింత విస్తరిస్తామని చెప్పారు.ఎరువులపై రైతులు చెల్లించే జీఎస్టీని తిరిగి ఇచ్చేస్తామని, తద్వారా ఆర్థికభారం తగ్గిస్తామని వివరించారు. మహారాష్ట్రలో పరిశ్రమల అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకుంటామని అమిత్ షా వివరించారు.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు, నవంబరు 20న ఒకే విడతలో ఎన్నికలు జరపనున్నారు. నవంబరు 23న ఓట్ల లెక్కింపు ఉంటుంది.


# కాంగ్రెస్‌కు షాక్.. ఆప్‌లో చేరిన సీనియర్ నేత



నవంబర్ 10(తెలంగాణ వీణ )


కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ నేత ఆ పార్టీని వీడారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. అయితే దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత మతీన్ అహ్మద్ ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. 1993 నుంచి 2013 వరకు ఢిల్లీలోని సీలంపూర్ స్థానం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీలంపూర్ స్థానం నుంచి ఆప్ తరుపున ఆయన పోటీ చేయనున్నట్లు తెలుస్తున్నది.కాగా, మతీన్ అహ్మద్ ఆప్‌లో చేరడాన్ని అరవింద్ కేజ్రీవాల్ స్వాగతించారు. ఆలస్యమైనప్పటికీ ఆయన సరైన పార్టీలో చేరారని అన్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయన ప్రముఖమైన వ్యక్తి అని కొనియాడారు.మరోవైపు మతీన్ అహ్మద్ కుమారుడు చౌదరి జుబేర్ అహ్మద్, ఆయన భార్య, కాంగ్రెస్ కౌన్సిలర్ అయిన షగుఫ్తా చౌదరి అక్టోబర్‌లో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు.

# రైతు భరోసా ఇచ్చామని చెప్పగలరా..



రేవంత్ రెడ్డి రుణమాఫీ బోగస్, రైతుబంధు బోగస్, వరికి బోనస్ బోగస్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు విమర్శించారు. మహారాష్ట్రకు వెళ్లి అన్ని అబద్ధాలే ప్రచారం చేస్తున్నాడని.. మొదటి సంతకం ఏకకాలంలో రుణమాఫీ అన్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీపై మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 2023 రుణమాఫీ చేస్తామని మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. 42 లక్షల మందికి రూ.31 వేల కోట్ల చేస్తామని.. రూ.17వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు.రుణమాఫీ చేశామని ట్విట్టర్‌లో ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. 40 లక్షలు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో పెట్టి మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. రుణమాఫీ 7 నెలలు ఆలస్యం చేసి రైతులపై వడ్డీల భారం మోపింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. బ్యాంకులు ముక్కుపిండి రైతుల నుంచి వడ్డీలు వసూలు చేశాయని.. ప్రభుత్వం ఆలస్యం చేయటంతో రైతులపై వడ్డీ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలకు అబద్ధాలు కాదు తెలంగాణలో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని నిజాన్ని చెప్పాలని హితవుపలికారు.రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు. రైతు భరోసా ఇచ్చామని చెప్పగలరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఇచ్చారా.. రైతు కూలీలకు ఇచ్చిన హామీ ఇవ్వలేదని చెప్పాలన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇచ్చారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న వడ్లను ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు తక్కువ రేటుకు దళారులకు అమ్ముకునే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడైనా బోనస్ వస్తుందా రేవంత్ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వారోత్సవాలు నిర్వహిస్తాం



ఏం చేశారని కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తాము కూడా కాంగ్రెస్ పరిపాలన వైఫల్య వారోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాంబుల శాఖ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి అబద్ధాలు, హౌలా మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. ఎవని అయ్యా సొమ్ము అని అబద్ధాలతో ఫుల్ పేజీ యాడ్లు వేస్తున్నాడని విమర్శించారు. సరిగ్గా సంవత్సరం కింద ఇదే రోజు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఆడపిల్లల ఓట్ల కోసం బలహీన వర్గాల ఓట్ల కోసం దొంగ హామీలను ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా అని నిలదీశారు. కొత్త పథకాల విషయం దేవుడెరుగు.. ఉన్న వాటిని కూడా కాంగ్రెస్ ఎత్తేసిందని తెలిపారు.

### వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది

కాంగ్రెస్ ప్రభుత్వం వెనకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచిందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేతి వృత్తులకు చేయూతనిస్తూ బలహీన వర్గాలకు విద్య, వృత్తి లాంటి అన్ని అవకాశాల్లో ఆసరాగా నిలిచిందని అన్నారు. పథకాలన్నింటికీ పాతర వేసిన పాపాత్ములు కాంగ్రెస్ నాయకులు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు తర్వాత బీసీల కోసం బీసీ బంధు ప్రవేశపెట్టింది.. కానీ రేవంత్ రెడ్డి రాగానే బీసీ బంధు, రైతుబంధు, దళిత బంధు ఇలా అన్ని బంద్ అయినయని అన్నారు. కులగణన కచ్చితంగా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కులగణన పూర్తయిన తర్వాతనే, 42% రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బహుజన వర్గాల తరఫున ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని అన్నారు.

# రష్యా రాజధాని మాస్కోపై 34 డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్

- 2022లో యుద్ధం ఆరంభమయ్యాక మాస్కోపై ఇదే అతిపెద్ద దాడి
- అన్ని డ్రోన్లను కూల్చివేశామని ప్రకటించిన రష్యా సైన్యం
- రష్యా తమపై 145 డ్రోన్లతో దాడి చేసిందన్న ఉక్రెయిన్



నవంబర్ 10(తెలంగాణ వీణ )

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో గత కొన్నిరోజులుగా ఇరు దేశాలు పరస్పరం డ్రోన్ల దాడులు చేసుకుంటున్నాయి. తాజాగా, ఉక్రెయిన్ ...ంగా 34 డ్రోన్లతో రష్యా రాజధాని మాస్కో నగరంపై దాడి చేసింది.అయితే, ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేశామని రష్యా సైన్యం ...టించింది.

మొదటి పేజీ తరువాయి

# రైతు భరోసా ఇచ్చామని చెప్పగలరా..

రాష్ట్రంలో ఎక్కడ కూడా వడ్లు కొనే పరిస్థితి లేదని హరీశ్‌రావు అన్నారు. మద్దతు ధరకు వడ్లు కొనకపోవటంతో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.1900కే వడ్లు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అన్ని వడ్లకు ఎంఎస్పీ, బోనస్ ఇస్తున్నానని ప్రకటించాడని అన్నారు. రేవంత్ రెడ్డి అసమర్థత పాలనకు రోడ్ల మీద ఉన్న వరి కుప్పలే సాక్ష్యమని మండిపడ్డారు. బోనస్ ఇచ్చానని బోగస్ మాటలు మాట్లాడాడని విమర్శించారు.అన్ని వర్గాలను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగత యువతకు ఇస్తానన్న రూ. 4 వేల భృతి ఏమైందని ప్రశ్నించారు. మహారాష్ట్రలో యువతను మోసం చేసే ప్రయత్నం చేశారని అన్నారు. ఎన్నికల హామీలను ఎగవేయటమే కాంగ్రెస్ నైజంగా మారిందని అన్నారు. రేవంత్ ఇస్తామన్న గ్యారెంటీలు ఒక్కటీ అమలు చేయలేదని అన్నారు. గెలిచేదాకా గ్యారెంటీలు.. గెలిచిన తర్వాత గ్యారెంటీలు గ్యారేజీకి అని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం గ్యారెంటీల వల.గెలిచాకా కాంగ్రెస్ పార్టీ చేతిలో ఓటర్లు విలవిల అని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో పోలీసు కానిస్టేబుల్స్ రోడ్ల మీదికి వచ్చే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. హాస్టళ్లలో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారని అన్నారు. సోనియమ్మ మాట.. రాహుల్ గాంధీ మాట అంటూ హామీలిచ్చారని.. ఇప్పుడా గాంధీలు ఎక్కడికి పోయారో తెలియదని విమర్శించారు. కాంగ్రెస్ చెప్పేదానికి.. చేసేదానికి పొంతనలేదని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఇప్పటి వరకు జీవో ఇవ్వలేదని అన్నారు. వడ్డీ లేని రుణం రూ. 5 లక్షల వరకే ఉందని.. ప్రతీ అప్పుకు వడ్డీ లేని రుణం వర్తిస్తుందో చెప్పాలని నిలదీశారు. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతుల ఉచిత నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆర్ అని అన్నారు. దీన్ని కూడా కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ నిజాలు చెబుతున్నా అని చెప్పి పచ్చి అబద్దాలు చెప్పారని అన్నారు. రేవంత్ నోరు విప్పితే అన్ని అబద్దాలే అని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజల్ని రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికలకు రేవంతే డబ్బులు సమకూర్చుతున్నారని అన్నారు.పాలన గాలికి వదిలి.. మంత్రులు రాష్ట్రాల బాట పట్టారని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ డబ్బును రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు పంపుతున్నాడని తెలిపారు. మహారాష్ట్రలో ఏ పార్టీకి అనుకూలంగా.. వ్యతిరేకంగా ప్రచారం చేయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై వాస్తవాలు చెప్పటం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# వారోత్సవాలు నిర్వహిస్తాం

### ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా

ఆరు నెలల్లో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి ఏడాది దాటిన అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలు అయినంకనే ఎన్నికలు పెట్టాలని ఇంటికి వచ్చే ప్రభుత్వాధికారులను, కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ప్రజలు నిలదీయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని తెలిపారు. సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వాధికారులపై ఉన్నదని అన్నారు. రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇచ్చిన హామీలపైన, ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు పైన ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బృందం తమిళనాడులో పర్యటించి అక్కడ బీసీలకు అమలువుతున్న రిజర్వేషన్లను అధ్యయనం చేసిందని కేటీఆర్ తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు మాదిరి తెలంగాణలో కూడా చేయవచ్చు అని పార్టీ బృందం చెప్పిందని పేర్కొన్నారు. మూడు లక్షల రూపాయల ఆదాయమున్న ప్రతి బీసీ కుటుంబానికి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. ప్రతి మండలంలో ఒక గురుకులం అన్నారు. ఎక్కడికి పోయిందని నిలదీశారు. ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ గురుకుల డిగ్రీ కాలేజ్ అన్నారని.. బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణమిస్తా అని చెప్పారని.. ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా అని ప్రశ్నించారు.

### రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి

ఐదేళ్లలో బీసీల సంక్షేమ కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని చెప్పారని అన్నారు. కేవలం 8 వేల కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారని.. అందులో ఎంత ఖర్చు పెడతారో ఎవరికీ తెలియదని చెప్పారు. బీసీల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ప్రారంభించనందుకు రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 42 శాతం బీసీలకు ఇస్తామని చెప్పి మాట తప్పినందుకు రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలన్నారు.

### కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తా అంటే ఎవరు నమ్ముతారు

సర్పంచ్ లకు పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీసీ వెల్ఫేర్ శాఖతోపాటు ఎంబీసీలకు మరొక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తానని అన్నారని తెలిపారు. ఉన్న మంత్రులనే నింపుకోలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి%ా% కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తా అంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. రాష్ట్రానికి అవసరం ఉన్న 18 మందిని నింపుకోలేని చేతకానివాడు రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో 50 కోట్లతో బీసీ కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని అన్నారని, ఒక్కదానికైనా కనీసం పని మొదలైందా అని ప్రశ్నించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరిట బీసీ ఐక్యత భవనాలు ఏర్పాటు చేస్తామన్నారని.. అది ఏమైందని నిలదీశారు. చేతివృత్తుల వారికి 50 ఏళ్లకే పెన్షన్లు ఇచ్చి.. అందరికీ 4000 ఇస్తా అన్నావ్%ా% కొత్త పెన్షన్లు వదిలేసి ఉన్న పెన్షన్లు కూడా సరిగా ఇస్తలేరు. వాళ్లందరికీ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ కి మారుస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 100 రోజుల్లో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ముదిరాజులకు, గొల్ల కురుమలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గౌడన్నలకు 5 ఎకరాలు భూమి ఈత వనాల కోసం ఇస్తామన్నారు.. ఏమైందన్నారు. పద్మశాలీలకు మెగా పవర్ లూమ్ ఇస్తా అన్నావ్.. నేతన్నలను ఆత్మహత్యల పాలు చేస్తున్నవని మండిపడ్డారు.

బీసీ డిక్లరేషన్ పేరిట బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కేటీఆర్ అన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ ఇస్తామని చెప్పినవ్. ఇప్పటి దాకా ఆ అంశం ఏమైందని ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు మాత్రమే బీసీ డిక్లరేషన్ వాడుకున్న రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. దళిత బంధు నిధులు ఇవ్వాలని అడిగితే మా ఎమ్మెల్యేల పైన దాడులు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఆర్థిక భరోసా కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని తెలిపారు.

### డిక్లరేషన్లన్నీ పాములై రేవంత్ మెడలో పడతాయి

ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తానని చెప్పి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాల ముఖ్యమంత్రిని తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున అడుగుతూనే ఉంటామని.. నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లన్నింటిపైనా ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. డిక్లరేషన్లన్నీ పాములై రేవంత్ మెడలో పడతాయని పేర్కొన్నారు. అన్ని డిక్లరేషన్లు అమలయ్యేదాకా రేవంత్ ను వదిలిపెట్టమని హెచ్చరించారు. మేము చేసిన పనులు మీరు చేసినట్టు చెప్పుకుంటే ప్రజలు కాంగ్రెస్ నాయకుల బట్టలు ఊడదీసి కొడతారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కూడా మేము వైఫల్యాల వారోత్సవాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# అందరి చూపు.. పొనకల్ సర్పంచ్ పీఠం వైపే..

## – జనరల్ వస్తే పోటీకి సై....

**జన్నారం 10 నవంబర్ (తెలంగాణ వీణ )**



సర్పంచ్ ఎన్నికలు డిసెంబర్ ఆఖరి వారంలో నిర్వహిస్తారని ఊహాగాహన నేపద్యంలో ఆశావాహులు చూపు మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయితీ వైపే పడింది.గతంలో ఉన్న జనరల్ రిజర్వేషన్ మళ్లి రెండవ సారి వస్తే పోటీ రసవత్తంగా ఉంటుందని రాజకీయ పరిశీలికులు బావిస్తున్నారు. జనరల్ వస్తే పోటీ చేసేందుకు ప్రస్తుత తాజా మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ఆసక్తి చూపుతున్నారు.గత 5 సంవత్సరాల కాలం జన్నారం జడ్పీటీసీ గా పని చేసిన అనుభవం తో పాటు మండలంలో ఉన్న అన్ని కులసంఘాలకు అడిగిన వెంటనే చేసిన అర్థిక సహాయాలు సైతం కలిసివస్తాయని అంతే గాకుండా మండలంలో చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సత్ససంబదాలు ఉండటం సర్పంచ్ ఎన్నికల్లో కలిసి వస్తుందని ఆయన అనుచరులు లెక్కలు వేసుకుంటున్నారు.జనరల్ వచ్చిన పోటీ చేసేందుకు మరో పక్క బాదంపెల్లి గ్రామస్తుడు మున్నూరుకాపు సామాజిక వర్గం కు చెందిన కాసెట్టి లక్ష్మన్ సైతం పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. గతంలో బాదం పెల్లి సర్పంచ్ గా లక్ష్మణ్ సతీమణి ఐదు సంవత్సరాల కాలం పాటు అక్కడి ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. పొనకల్ గ్రామంలో తనకు పెద్దఎత్తున ఉన్న పరిచాయలతో పాటు మున్నూరు కాపు కులస్తుల బలం తోడుగా ఉంటుందని ఖచ్చితంగా విజయం సాధిస్తాననే దీమాతో ఉన్నారు.పొనకల్ లో 2006 లో ఎంపీటీసీ గా పని చేసిన బీసీ నాయకులు రాగుల శంకర్ సైతం జనరల్ వచ్చిన వెనుకకు తగ్గేది లేదని నిత్యం ప్రజల్లో ఉండే తనకు తప్పకుండా సర్పంచ్ గా పట్టం కడుతారనే ఆశాబావంతో ఉన్నారు. మరో పక్కా పొనకల్ సహకార సంఘం వైస్ చైర్మన్ 2005 నుండి 2012 వరకు పనిచేసిన యాదగిరి కృష్టారావు సైతం జనరల్ రిజర్వేషన్ వస్తే తప్పకుండా సర్పంచ్ బరిలో ఉంటానని తన అనుచరులతో మంతనాలు సాగిస్తున్నాడు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ప్రజల్లోకి వెళ్లాలనే బావనతో ఉన్నారు. కిష్టాపూర్ గ్రామానికి చెందిన నోముల రాజ్ కుమార్ పొనకల్ సర్పంచ్ బరిలో తాను కూడ ఉంటాడని ప్రచారం జరుగుతుంది.ఎన్నో ఎళ్ల నుండి పొనకల్ లో ఉంటున్న తనకు ఇక్కడి ప్రజలతో విసృత మైన పరిచయ సంబదాలున్నాయని పోటీలో ఉంటే తనకు ఆవకాశ ముండే చాన్స్ ఉందని బావిస్తున్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత మండలంలో ఎ గ్రామపంచాయితీలో లేని విధంగా పొనకల్ లో రసవత్తర మైన పోటీ ఉండే ఆవకాశముందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# రైతు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికిహాజరైన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.

**జన్నారం 10 నవంబర్ (తెలంగాణ వీణ )**

ఖానాపూర్ పట్టణంలోని మున్నారు కాపు సంఘం తిమ్మాపూర్,ఖానాపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట పండించి, పంటను కాపు కాసి, కాపాడిన వాడే మున్నూరు కాపు రైతన్న అని, పంటను పండించి ప్రజలకు ఆహారాన్ని అందించడంలో ముందు స్థానంలో మున్నూరు కాపు రైతన్నల పాత్ర ఉందని అన్నారు.అనంతరం తిమ్మాపూర్ ఖానాపూర్ మున్నూరు కాపు కుల సభ్యులకు రైతు విగ్రహ ఆవిష్కరణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నిర్మల్ జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు ఆశెట్టి లచ్చన్న పటేల్,ఎమ్మెల్సీ దండే విఠల్,మాజీ మంత్రి జోగు రామన్న,ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ , ఖానాపూర్ పట్టణ మున్నూరు కుల సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఎంఈఓ గా పనిచేసి బదిలీపై వెళ్ళిన కృష్ణారెడ్డి కి, ఘనంగా సన్మానం చేసి అత్మీయ వీడ్కోలు పలికిన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్

**తెలంగాణ వీణప్రతినిధి (కొందుర్గ్ మండల్)**

గత తొమ్మిది సంవత్సరాలుగా కొందుర్గు చౌదరిగుడా ఉమ్మడి మండలాల్లో ఎంఈఓగా విధులు నిర్వహించి బదిలీపై శంషాబాద్ కు వెళ్లిన కృష్ణారెడ్డి ని ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా ఉమ్మడి మండలాల్లో ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి అందరితో స్నేహపూర్వకంగా మెలిగేవాడని అన్నారు. ఇలాంటి స్నేహపూర్వకమైన స్వభావం గల అధికారులు మన నుండి వేరే ప్రాంతాలకు వెళ్లడం మన దురదృష్టకరమని అన్నారు.ఎలాంటి రీమార్కులు లేకుండా ఎవరికి ఏ సమాచారం అవసరం ఉన్న ఫోన్ చేస్తే వెంటనే స్పందించేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి హాఫీజ్ మాజీ జడ్పీటీసీలు రాములు రామకృష్ణ జంగీర్ వివిధ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..



# దుబ్బగూడ,టేమ్రిగూడ,సాస్ తండ గ్రామస్తులకు తిరిన రేషన్ కష్టాలు.

## – ఫలించిన సామ రూపేష్ రెడ్డి కృషి

**జన్నారం పది నవంబర్( తెలంగాణ వీణ )**

ఎన్నో ఏళ్లుగా సుమరు 5 కిలో మీటర్ల దూరం నుంచి రేషన్ తెచ్చుకోవడానికి అష్ట కష్టాలు పడిన అదిలాబాద్ జిల్లా బేల మండలం లోని దుబ్బగుడ,సాస్ తాండ,టెమ్రి గూడ గ్రామస్తుల రేషన్ కష్టాలు ఎట్టకేలకు తిరాయి.ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి కృషితోఆదివాసి గూడాల ప్రజల రేషన్ కష్టాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఆదివాసి అమాయక ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన కర్తవ్యంగా భావించి సైద్ పూర్ గ్రామంలో ఉన్న రేషన్ షాప్ ద్వారా దుబ్బగూడ లో సబ్ సెంటర్ ఏర్పాటు చేయించారు. అయితే దీన్ని అధికారుల సహాయంతో ఏర్పాటు చేయించి గ్రామస్తుల కష్టాలు తీర్చిన సామ రూపేష్ రెడ్డిని పలువురు అభినదించగా గ్రామస్తులు శాలువాతో సత్కరించిలి కృతజ్ఞతలు తెలిపారు.అంతకు ముందు రేషన్ షాప్ ను గురువారం ఏర్పాటు చేయగా దానిని ప్రారంభించి రేషన్ డీలర్ అరవింద్ తో కలిసి ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు.రేషన్ షాపు ఏర్పాటు కోసం అడిగిన వెంటనే రేషన్ షాప్ సబ్ సెంటర్ ను మంజూరు చేసిన అధికారులకు సామ రూపేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు,యువ నాయకుడు ప్రమోద్ రెడ్డి,నాగేష్,గ్రామ పటేల్ ఆత్రం భీంరావ్,టేకం మోకాసి,కోడప జైతు,కోలం సంగం బేల మండల అధ్యక్షుడు మాడవి జంగు,కోడప జైతు,టేకం రాజు,తదితరులు ఉన్నారు.





# లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడిగా గా ముడ్ రవి నాయక్

## ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న మూడ్ రవి నాయక్

**మహబూబాబాద్ తెలంగాణ వీణనవంబర్ 10 :**


లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మూడు రవి నాయక్ నియామకమయ్యారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా కార్యాలయంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆంగోత్ చందూలాల్,చేతులమీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు. మూడ్ రవి నాయక్ గత కొన్ని సంవత్సరాలుగా ఎల్ హెచ్ పి ఎస్ సంఘంలో క్రియాశీలకంగా పని చేస్తూ, లంబాడి జాతి అస్తిత్వం కోసం, జాతి హక్కుల కోసం, జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న మూడ్ రవి నాయక్ ను గుర్తించి మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడి గా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన మూడ్ రవి నాయక్.మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్య నాయక్ కి, రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ కి, గుగులోత్ హరి నాయక్ కి, బోడ లక్ష్మణ్ నాయక్ కి, గుగులోత్ వెంకట్ నాయక్ కి, ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బంజారా భాషను (గోర్ బోలి) రాజ్యాంగంలోని,8,వ,షెడ్యూల్లో చేర్చే విధంగా గల్లీ,నుండి,ఢిల్లీ,వరకు.పోరాడతానని, లంబాడ జాతి అభివృద్ధి కొరకు, ఎల్ హెచ్ పి ఎస్ సంఘాన్ని గ్రామ స్థాయి వరకు పటిష్టపరిచేందుకు, నిర్మాణం చేసేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని మూడ్ రవి నాయక్ తెలిపారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# బీజేపీలో చేరికలు...

**తెలంగాణవీణ, కీసర**

దేశ ప్రధానీ నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఏంపీ ఈటల రాజేందర్ సమక్షంలో నాగారం మున్సిపల్ కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీకి సంబంధించిన 25 మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ కి నేతలు ఆయా పార్టీల్లో వివిధ హెూదాలలో పనిచేసిన నేతలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి , నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నాగారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# చర్చిల అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి.**

నియోజకవర్గం పరిధిలోని చర్చిల అభివృద్ధి కోసం తన సంపూర్ణ సహకార అందిస్తానని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ చర్చిలో జరిగిన హార్వెస్ట్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవుని యందు భక్తితో మెలగాలని కోరారు. తమ కుటుంబాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరుంధతి ఆసుపత్రి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ , పాస్టర్ బక్క ఏలియా యేసు రత్నం, ప్రదీప్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి...**

చెట్లు కొమ్మలు కత్తిరించడం, నిర్వహణ పనులు మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ,సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు వాజ్పేయి నగర్ ఏఈ గోపాల్ తెలిపారు. ఈ కాలనీలలో వివేకానందపురం, సప్తగిరి కాలనీ ,భరణి కాలనీ, రాఘవేంద్ర నగర్, సిబిఎన్ కాలనీ లలలో విద్యుత్ ఉండదని తెలిపారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# కుషాయిగూడలో భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణ శంకుస్థాపన మహెూత్సవం...

**తెలంగాణవీణ, కాప్రా**

హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, బజరంగదళ్ కుషాయిగూడ సంయుక్త ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద నిర్మించ తలపెట్టిన భారీ హనుమాన్ విగ్రహ భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ మహెూత్సవాల్లో స్థానిక శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. ముందుగా హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, బజరంగ్దళ్ కార్యకర్తలు కుషాయిగూడ శివాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శంకుస్థాపన పూజా సామాగ్రిని భాజా భజంత్రీ వాయిద్యాల నడుమ బస్ స్టాప్ లోని హనుమాన్ గద్దె వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గోవు పూజ నిర్వహించి గోమాతకు వస్త్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణానికి విరాళాలను అందజేశారు. అలాగే భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కాసుల రవీందర్ గౌడ్, గణేష్ ముదిరాజ్, కాసుల సురేందర్ గౌడ్, కంసాని సీతారాం రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, హనుమాన్ నిర్మాణ సమితి కమిటీ సభ్యులు, కుషాయిగూడ గ్రామస్తులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే మర్రి కి వినతి పత్రం అందజేత

## వాజ్పేయి నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి.**

నిరంతర ట్రాఫిక్ సమస్యతో ప్రజలకు ఇబ్బందికరంగా మారిన వాజపేయి నగర్ రైల్వే క్రాసింగ్ వద్ద వీలయినంత త్వరగా ఆర్.యు.బి.నిర్మించాలని కోరుతూ వాజపేయి నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు.వివరాల్లోకి వెళితే....డిఫెన్స్ మరియు రైల్వే చక్రబందంలో ఇరుక్కుపోయిన మల్కాజిగిరి ప్రజలకు ట్రాఫిక్ సమస్య కొరకరాని కొయ్యగా మారింది, నాయకులొస్తున్నారు, పోతున్నారు ప్రభుత్వాలు కూడా మారుతున్నాయి కానీ, ట్రాఫిక్ సమస్య మాత్రం రోజు రోజుకు జటిలమవుతుంది, దీనికి ప్రమాద కారణం పెరుగుతున్న జనాభాకు తోడు వాహనాల సంఖ్య కూడా పెరగడమే.. ! గత సంవత్సర కాలంగా ఆర్.యు.బి. లు నిర్మించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆరాటపడుతున్న స్థానిక మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్తశుద్ధిని చూసి యువకులు కూడా వారికి తోడుగా నిలుస్తున్నారు. దశాబ్దాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న వాజపేయి నగర్ ట్రాఫిక్ సమస్య తో పాటు ఇతర రైల్వే క్రాసింగ్ ల వద్ద కూడా ఈ సమస్యను పరిష్కరించాలని యువత ఎమ్మెల్యేను కోరారు.



**ఎమ్మెల్యే స్పందన...**

ఎన్నికల ప్రచార సమయంలో నేను తెలుసుకున్న ప్రధాన సమస్య రైల్వే క్రాసింగ్ల వద్ద ట్రాఫిక్ సమస్య, నిత్యం మల్కాజిగిరి ప్రాంతం నుండి ఉద్యోగాలకు, కళాశాలలకు, ఇతర పనుల కోసం బయటకి వెళ్లే వారికి ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారిందని, వారు సమయానికి చేరుకోలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్నాను, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రావడం కూడా గగనంగా మారిన పరిస్థితిని మార్చాలనుకున్నాను.అందుకే ఆర్.యు.బి లు నిర్మించాలని నిర్ణయించుకున్నాను, త్వరలోనే వాజపేయి నగర్ తో పాటు గౌతమ్ నగర్ ఆర్.యు.బి.కూడా ప్రారంభం కానున్నాయని, రైల్వే అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంలో సఫలీకృతం అయ్యాన్నని, వారు కూడా సహకరిస్తున్నారని, ప్రజల సహకారం కూడా అంతే త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేసుకుంటామని అన్నారు. అదే విధంగా మొదట మార్కింగ్ వేసినప్పుడు 150 ఇండ్లు కూల్చాలని అధికారులు నివేదిక ఇస్తే, దాని కుదింపు చేసి అంటే ఎవరికి ఇబ్బంది లేకుండా డిజైన్ చేయించడంతో ఇప్పుడు రోడ్డుకు ఇరువైపులా కేవలం 5 నుండి 6 ఇండ్లు మాత్రమే కూల్చడం జరుగుతుందని తెలిపారు. దీనికి అందరి సహకారం కావాలని, ఎవరైనా రాజకీయం చేస్తే పరిస్థితి మళ్ళీ మొదటికి వస్తుందని అన్నారు.చర్చిల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

తెలంగాణ వీణ, మల్కాజ్గిరి.

నియోజకవర్గం పరిధిలోని చర్చిల అభివృద్ధి కోసం తన సంపూర్ణ సహకార అందిస్తానని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ చర్చిలో జరిగిన హార్వెస్ట్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవుని యందు భక్తితో మెలగాలని కోరారు. తమ కుటుంబాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరుంధతి ఆసుపత్రి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ , పాస్టర్ బక్క ఏలియా యేసు రత్నం, ప్రదీప్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి మోడల్ స్కూల్లో క్రీడా విన్యాసాలు- ఆనంద హేల

## అల్వాల్ పల్లవి మోడల్ స్కూల్ లో ఘనంగా క్రీడా దినోత్సవం వేడుకలు

**తెలంగాణ వీణ,హైదరాబాద్...**

అల్వాల్ పల్లవి మోడల్ స్కూల్ లో క్రీడా దినోత్సవ వేడుకలు కళా క్రిడోత్సవ వేడుక ఆదివారం ఎంతో కోలాహలంగా నిర్వహించారు. క్రీడా విన్యాసాలను లెక్కలు, సైన్సు ఇతర విద్యాంశాలతో సంధానం చేసి విద్యార్థులు అలవోకగా విభిన్నక్రీడా విన్యాసాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మహిళ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ శిల్పవల్లి కోగంటి ఐపీఎస్ ప్రత్యేక ఆహ్వానితులు పవర్ లిఫ్టర్ పార్వతి, ఫుట్బాల్ లీగ్ చైర్మన్ ఫల్గుణ విచ్చేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ , పల్లవి గ్రూపు ఆఫ్ స్కూల్స్ అధినేత విజనరీ చైర్మన్ మల్కా కొమరయ్య,యువ అధినేత మల్కా యశస్వి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సుధా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ క్రీడలు అంటే కేవలం ఆటలే కాదు, జీవితానికిఅనుసంధానమైనటువంటి గెలుపు, ఓటమి, ధైర్యసా హసాలకు ప్రతీకలని. దీని ద్వారా శారీరిక దృఢత్వం మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు. అతిథులందరు తమ ఉపన్యాసాలతో విద్యార్థులలో స్ఫూర్తి నింపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల జూనియర్ ప్రిన్సిపల్ విద్యాధరి పాఠశాల నివేదికను వినిపించారు. అంతర్జాతీయ సృజనాత్మక స్పీకర్లకు ( టిఈడి ఈడీ )ఇది వేదిక అయింది.విద్యార్థుల వివిధ విన్యాసాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసాయి.క్రీడా దినోత్సవ%శీ % విజయవంతం చేసినందుకు అందరికి ధన్యవాదాలు తెలియచేస్తూ జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.










# కీసరగుట్టలోఉచిత మెగా హెల్త్ క్యాంప్...

**తెలంగాణవీణ, కీసర :**

ఈసీఐఎల్ చౌరస్తాలోని లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. శిబిరంలో డాక్టర్ మదన్ కుమార్,డాక్టర్ సుశ్మ లతో పాటు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ శ్రవణ్ కుమార్, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి నర్సింగ్ సిబ్బంది శిబిరంలో పాల్గొని వైద్యసేవలందించారు.






# తార్నాకలో నూతనంగా డి 6 ఛానల్ ను లాంఛనంగా ప్రారంభించిన ఎంపీ విల్సన్

## దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ జాక్ ను ప్రారంభించిన ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

**తెలంగాణ వీణ/తార్నాక:ఓయూ**




ప్రొ. గాలి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డి6 ఛానల్ ను రాజ్యసభ సభ్యులు పీ విల్సన్, డి జాక్ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తో కలిసి ఆదివారం తార్నాక లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పరిపాలన విభజన జరిగి ప్రజలు సమగ్రంగా అభివృద్ధి చెందే దిశగా రాష్ట్ర విభజన గాని న్యాయవ్యవస్థ శాసన వ్యవస్థ విభజన కానీ జరిగినప్పుడే దేశంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి చెందాయన్నారు. అందుకే దక్షిణ భారతదేశముకు భారత రాజ్యాంగ పితా బాబా సాహెబ్ అంబేద్కర్ 1955 లోని హైదరాబాద్ ను దేశ రెండో రాజధానిగా చేయాలని, సుప్రీంకోర్టు బెంచ్ ని దక్షిణాదిలో ఏర్పాటు చేయడమే కాకుండా భారత దేశంలోని మిగతా నాలుగు ప్రాంతాల్లో సుప్రీంకోర్టు బెంచ్ లు ఏర్పాటు చేయాలని ఆనాడే చెప్పడం జరిగిందన్నారు. సత్వర న్యాయము, సమన్యాయము అన్ని ప్రాంతాలకు రావాలంటే దేశంలో న్యాయ వ్యసస్థ తో పాటు పార్లమెంటు దక్షిణాదిలో ఏర్పాటు చేయాలని దక్షిణాది అభివృద్ధి మండలి ఐటీ కారిడార్ దక్షణాధికి ప్రత్యేక రిక్రూట్మెంట్ బోర్డ్ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా తెలంగాణ కర్ణాటక కేరళకు ప్రత్యేక ప్యాకేజీ కావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కావేరి కృష్ణ గోదావరి జిల్లా వివాదాల పరిష్కారం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం లోని అంశాలని తక్షణమే కేంద్ర ప్రభుత్వం పరిష్కరించి దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం చేయాలని డీఎంకే ఎంపీ రాజ్యసభ సభ్యులు పీ విల్సన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి 6 ఎండి, డీ జాక్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ పరిపాలన విభజన జరగాలని డిమాండ్ చేశారు దగా పడుతున్న దక్షిణాదిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డి..జాక్ మేధావుల విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం పవన్, సిహెచ్ పవన్ కుమార్ డి...జాక్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సుంకే సంపత్ వి6 చీఫ్ రిపోర్టర్ సిహెచ్ శ్యాంసుందర్ తమిళనాడు కర్ణాటక కేరళ ఆంధ్రప్రదేశ్ డీ....జాక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో కార్తీక శోభ...

## చీర్యాల లక్ష్మీనరసింహాస్వామి

## ఆలయానికి భక్తుల రద్దీ...

**తెలంగాణవీణ, కీసర**

చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికినికి పొటేత్తారు.కార్తీక మాసం కావటంతో ఆలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వ్రతాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి పాల్గొన్నారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా తగిన చర్యలు చేపట్టారు.





# స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల

తెలంగాణ వీణ, ఉప్పల్... అత్యుత్తమ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధమవుతోంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ లో సెయింట్ గ్యాబ్రియల్ కు చెందిన మోంట్ ఫోర్ట్ బ్రదర్స్ స్థాపించిన ప్రతిష్టాత్మక విద్యా సంస్థ.... లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ పొడగింపుగా 1974లో లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల ప్రారంభమైంది. 1982లో ఉప్పల్ లో స్వంత క్యాంపస్ ను సమకూర్చుకుంది. 50ఏళ్ల విద్యారంగ ప్రస్తానంలో... తన శ్రేష్ఠతను నిలుపుకున్న లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దింది. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలను డిసెంబర్ 13వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రెవ. బ్రదర్ అరుణ్ ప్రకాశ్ ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల విజయాలను ప్రతిబింబించేలా పూర్వ విద్యార్థుల విశేషమైన సహకారాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉన్నత విద్య, వైద్యం, ఇంజినీరింగ్, ఆర్ట్స్, పరిపాలనా, క్రీడలు, సినిమా, రాజకీయ రంగాల్లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు విశేషంగా రాణిస్తున్నారని



ఆనందం వ్యక్తం చేశారు. దేశ నిర్మాణం, నిరంతర దేశభక్తిలో లిటిల్ ఫ్లవర్ విజయాలకు ఇదే నిదర్శనమని అన్నారు. 50ఏళ్ల ప్రతిష్టాత్మక, చారిత్రక సందర్భాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి పూర్వ విద్యార్థులు, పూర్వ ప్రిన్సిపల్స్, సిబ్బంది వరుస సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ జె సి ప్రిన్సిపాల్ రెవ.బ్రో. అరుణ్ ప్రకాష్, మాజీ ప్రిన్సిపాల్ రెవ. బ్రో. డా. జాన్ కల్లరకల్, పూర్వ విద్యార్థుల సంఘంలోని ప్రముఖ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడా కారులకు ప్రోత్సాహం..

## ఎమ్మెల్యే శ్రీ గణేష్..

**తెలంగాణ వీణ/ కంటోన్మెంట్**

రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియ వారు నిర్వహించే 62వ జాతీయ స్కేటింగ్ పోటీలలో ఎంపికైన అన్నా నగర్ కి చెందిన సాత్విక్ , మారేడ్ పల్లి అభిషేక్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీగణేష్.అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు..వచ్చే ఒలింపిక్స్ లో విశ్వ క్రీడా వేదిక పై తెలంగాణ బిడ్డలు సత్తా చాటాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.



# ఉద్యోగానికి వెళుతున్నాని చెప్పి వెళ్లి వ్యక్తి అదృశ్యం

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మాణికేశ్వర్నగర్కు చెందిన కోడెడ్ల అఖిల్ కుమార్(29) బజాజ్ ఇన్సూన్స్ మార్కెటింగ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నెల 9న ఉద్యోగానికి వెళుతున్నాని చెప్పి వెళ్లి ఇప్పటికి తిరిగి రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ ఉంది. అనుమానం వచ్చిన కుటుంభ సభ్యులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
NEWS
11 సోమవారం, నవంబర్ 2024

# మాజీ సైనికుల సమస్యలు పరిష్కరిస్తా -ఎంపీ ఈటల

**తెలంగాణవీణ, హైదరాబాద్**

సైనికులు దేశానికి చేస్తున్న సేవలు ఎనలేనివని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం అఖిలభారత మాజీ సైనిక బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశం వాయుపురి రిక్రియేషన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఏంపీ ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భాజపా మాజీ సైనిక కన్వీనర్ గోపురమణారెడ్డి, జాతీయ మాజీ సైనిక సమన్వయ కమిటీ చైర్మన్ జగన్ రెడ్డి, సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్, అధ్యక్షులు ప్రవీణ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ సైన్యంలో ఉన్నప్పుడు దాదాపు 20-25 సంవత్సరాలు భార్యా పిల్లలకు దూరంగా ఉండి రిటర్మెంట్ అయిన తర్వాత పరీక్ష రాసి ,బ్యాంకు ఉద్యోగంలో చేరడం జరుగుతుందన్నారు. అయితే బ్యాంకు ఉద్యోగంలో చేరిన తర్వాత వారి ట్రాన్స్ఫర్






వందల కిలోకిలోమీటర్ల దూరంలో వేయడం జరుగుతుంది. సర్వీస్ లో ఉన్నప్పుడు, రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా కుటంభానికి దూరంగా ఉంటూ ఇబ్బంది పడుతున్నామన్నారు. ఏంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశానికి మాజీ సైనికులు ఎనలేని సేవ చేస్తున్నారు, జై జవాన్ జై కిసాన్ అనే నినాదం ఉందన్నారు. విషయాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిఫెన్స్ మినిస్టర్ రాజ్నాథ్ సింగ్తో మాట్లాడి తగిన న్యాయం చేకూర్చేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమాఖ్య కోసం కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మనోజ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రతాపరెడ్డిని లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏ ఐ ఆర్ ఆర్ బి ఈ ఏ సెంట్రల్ కమిటీ మెంబర్ రమేష్ భూపాల్, వాసు, రాజు, రవి, కాంతారావు, ఢిల్లీ రావు, శ్రీధర్ శర్మ, సిద్ది రాములు, నందన లు పాల్గొన్నారు.

# దేశానికి మాజీ సైనికులు ఎనలేని సేవ చేశారు

### - జై జవాన్ జై కిసాన్ నినాదం

## మీ సమస్య లను ఆర్థిక మంత్రి కి తెలియజేస్తా -మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి.**

అఖిలభారత మాజీ సైనిక బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం సైనిక్పురి లో వాయుపురి రిక్రియేషన్ సెంటర్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బిజెపి మాజీ సైనిక కన్వీనర్ గోపురమణారెడ్డి, జాతీయ మాజీ సైనిక సమన్వయ కమిటీ చైర్మన్ జగన్ రెడ్డి, సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్, అధ్యక్షులు ప్రవీణ్ శర్మ పాల్గొన్నారు. రమణారెడ్డి మాట్లాడుతూ సైన్యంలో ఉన్నప్పుడు దాదాపు 20-25 సంవత్సరాలు భార్యా పిల్లలకు దూరంగా ఉండి రిటర్మెంట్ అయిన తర్వాత పరీక్ష రాసి పాస్ అయిన తర్వాత బ్యాంకు ఉద్యోగంలో చేరడం జరుగుతుంది. బ్యాంకు ఉద్యోగంలో చేరిన తర్వాత వారి ట్రాన్స్ఫర్ 200-300 కిలోమీటర్ల దూరంలో వేయడం జరుగుతుంది. సర్వీస్ లో ఉన్నప్పుడు భార్యా పిల్లలకు దూరంగా ఉంటూ రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా భార్యపిల్లలకు దూరంగా ఉంటూ ఇబ్బంది పడుతున్నాం అని ఎంపీ కి తెలిపారు.ఎంపీ మాట్లాడుతూ దేశానికి మాజీ సైనికులు ఎనలేని సేవ చేస్తున్నారు, జై జవాన్ జై కిసాన్ అనే నినాదం ఉంది నాకు మీ పట్ల సానుభూతి ఉంది. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి, డిఫెన్స్ మినిస్టర్ రాజ్నాథ్ సింగ్ తో మాట్లాడి మీకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమాఖ్య కోసం కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మనోజ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రతాపరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఆర్ ఆర్ బి ఈ ఏ సెంట్రల్ కమిటీ మెంబర్ రమేష్ భూపాల్, వాసు, రాజు, రవి, కాంతారావు, ఢిల్లీ రావు, శ్రీధర్ శర్మ, సిద్ధి రాములు, నందన పాల్గొన్నారు.






# అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

గుట్టు చప్పుడు కాకుండ అక్రమంగా పి డి ఎస్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై శివ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.... న్యూ బోయిన్పల్లి హనుమాన్ నగర్ లో కొందరు వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా పిడిఎస్ రైస్ ను తరలిస్తున్నారని ఆదివారం పోలీసులకు సమాచారం అందింది. నీతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హనుమాన్ నగర్ లో ఉన్న తుఫాన్ వాహనంలో 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. సదరు వాహనం డ్రైవర్ను అదుపులోకి తీసుకుని విచారించగా... అతను నారాయణఖేడ్ కు చెందిన జాదవ్ శ్రీరామ్ నాయక్(36)గా తేలింది. అయితే నారాయణఖేడ్ కు చెందిన షేక్ అహ్మద్ (38) న్యూ బోయిన్పల్లి నుంచి బియ్యాన్ని తీసుకురావాలని తనకు పురమాయించడంతో తాను బియ్యం తీసుకు వెళ్లడానికి వచ్చానని శ్రీరామ్ నాయక్ ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు.

# పేద ప్రజలకు నా సొంత నిధుల తో వైద్యం...

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్...

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్ ,**

మడ్ పోర్ట్ సేయింట్ ఆంతోనిస్ చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని పేదలకు మందులు పంపిణీ చేసిన కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీగణేష్. అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ ఒక వ్యక్తి అనుకుంటే ఏ పని సాధ్యం కాదని, కలిసికట్టుగా చేస్తేనే ఆ పని విజయవంతం అవుతుందని,అలాగే మెడికల్ క్యాంపు ఇంత విజయవంతం అవ్వడానికి కారణమైన చర్చ్ ఫాదర్ జోసఫ్ డాక్టర్ బాల్ రెడ్డి వారి బృందానికి అభినందనలు తెలిపారు... భవిష్యత్తులో అవసరమైన పేదలకు నా సొంత నిధుల నుండి కంటి ఆపరేషన్లు చేయిస్తానని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్ జోసఫ్,డాక్టర్ బాల్ రెడ్డి,లెస్లి,జేసుదాస్ తదితరులు పాల్గొన్నారు



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## -కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్.

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి.**

డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత సేకర యాదవ్ తెలిపారు. ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోనే ఈస్ట్ సుధా నగర్ లో 14 లక్షల జిహెచ్ఎంసి నిధులతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని తమ కాలనీకి గత సంవత్సరం డ్రైనేజీ పనులు ,ఈ సంవత్సరం సిసి రోడ్ పనులు మంజూరు కావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గిరి ,ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, కార్యకర్తలు కృష్ణ కాంత్, శివ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు








## నూతన వధువు వరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్

**తెలంగాణ వీణ వలిగొండ మండలం నవంబర్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్ ఆదివారం రోజున నూతన వధువు వరులను ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, లోడే లింగస్వామి, మందడి రంజిత్ రెడ్డి, మందుల నాగరాజు , ఎదురుగట్ల వెంకటేశం, రేగురి అమరేందర్, నరేందర్ రెడ్డి, బైరు మల్లేష్, మాటూరు శివ, ఆమనగంటి శివ, కుంభం మహేష్ తదితరులు పాల్గొన్నారు



## సంగెంలో శివుడికి పాలాభిషేకం చేసిన – బిఆర్ఎస్ నాయకులు

**తెలంగాణ వీణ వలిగొండ మండలం నవంబర్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఈనెల 8వ తేదీ న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవం పేరుతోభువనగిరి జిల్లా సంగెం గ్రామానికి వచ్చిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ఉద్యమ నాయకుడు కేసీఆర్ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచితమైన వ్యాఖ్యలు చేసి బుల్లోజర్లతో తొక్కిస్తాం కుక్క చావు చస్తావు. అంటూ హింసనుప్రేరేపించే విధంగా మాట్లాడిన తీరు వారి రాజకీయ పతనానికి నిదర్శనమని.సంగెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు అన్నారు. ఆదివారం భీమ లింగం దగ్గర శివుడికి అభిషేకంచేశారు. శివయ్య ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సంగెంబిఆర్ఎస్ పార్టీ నాయకులు కీసరి రాంరెడ్డి ,కాసుల కృష్ణ ,వరికుప్పల మల్లేష్, సందీప్ ,వలిగొండ మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పడమటి మమత,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ,వలిగొండ మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్, ఉద్యమ నాయకులు వలమల్ల కృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల మంజుల,డేగల పాండు,ఎడ్ల నిరంజన్ రెడ్డి,మద్దెల సందీప,పట్టణ అధ్యక్షులు అప్రోచ్,కళ్లెం మారయ్య, బలుకూరి నరేష్ రెడ్డి ,శాంత కుమార్, పోలె పాక సత్యనారాయణ, మొగులయ్య,కాశమల్ల శేఖర్ ,దొంతర బోయిన నరేష్. ఈ తాప నరసింహ ,కీసరి కిరణ్ రెడ్డి , మల్లారెడ్డి ,వరికుప్పల మధు, బద్దం రాఘవరెడ్డి, ఉండాడి రామచంద్రం,సురకంటి మురళి ,చింతారుల నాగరాజు, తాడూరి లింగస్వామి, ఉండాడి వెంకటేశం ,శ్రీరామ్ వెంకటేశం , పబ్బతి మల్లేశం,పుల్గం మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## డబ్ల్యూజెఐ రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయండి – తాడూరు కరుణాకర్

**తెలంగాణ వీణ బ్యూరో న్యూస్ (నవంబర్ 10):**



వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి సదస్సును జర్నలిస్టులు విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ స్థానిక పత్రికలు, యాజమాన్యాలు, అక్రిడిటేషన్లు, రేట్ కార్డులపై వివక్ష.. డిమాండ్ల సాధన అంశాలపై ఈ నెల 12న హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో ఈ సదస్సు జరుగుతుందన్నారు. తెలంగాణ స్థానిక పత్రికల వాణి వినిపించేందుకు ఇది వేదిక కానుందన్నారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నుండి అధిక సంఖ్యలో పాల్గొని సదస్సుని విజయవంతం చేయాలనీ అన్నారు

## ఎరువుల అక్రమ రవాణా...!!

- గతంలో చర్యలు తీసుకున్న అధికారులు
- పునరావృతం అవుతున్న అక్రమ దందా

**మహాదేవపూర్ నవంబర్10 తెలంగాణ వీణ**

మహాదేవ్ పూర్ మండలం సూరారం కేంద్రంగా అక్రమ ఎరువుల రవాణా యదేచ్ఛగా జరుగుతుంది, గతంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది, మహారాష్ట్ర లోని పలు గ్రామాలకు అక్రమంగా ఎరువులు రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా ఫర్టిలైజర్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని పలుగురు అభిప్రాయ పడుతున్నారు. మహాదేవ్ పూర్ మండలం సూరారం గ్రామంలోని ఒక ఫర్టిలైజర్ షాప్ నుండి యదేచ్ఛగా ఎరువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మేడిగడ్డ అంతరాష్ట్ర వంతెన ద్వారా ఈ అక్రమ ఎరువుల రవాణా జరుగుతుంది గతంలో ఈ అక్రమ ఎరువుల రవాణా చేసిన వారే మళ్ళీ చేస్తున్నారా లేదా కొత్త వాళ్ళు రంగంలోకి దిగారా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఏది ఏమైనా ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.



## ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వేలో వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం

### వైకల్య రకాన్ని గుర్తించకుండా రూపొందించిన సర్వే పత్రం

### వెంటనే సర్వే పత్రాన్ని మార్చి ముద్రించి వైకల్య రకాన్ని గుర్తించాలి

### ఎన్.వి.ఆర్.డి జిల్లా కమిటీ డిమాండ్

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వే పత్రంలో వికలాంగుల వైకల్య రకాన్ని తెలియజేసే గడియ లేకుండా సర్వే పత్రాన్ని ముద్రించడం వల్ల వికలాంగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియవస్తుందని వారు ఈ సందర్భంగా దుయ్యబట్టారు.21 రకాల వైకల్యాలకు ధ్రువపత్రాలు జారీ చేయాలని వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 అదేవిధంగా తీవ్ర వైకల్యం ఉన్న వికలాంగులకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని చట్టం చెబుతుంది. వైకల్య రకాన్ని గుర్తించకుండా అమలు ఎలా సాధ్యమవుతుందని వారు ప్రశ్నించారు. వికలాంగుల సంఖ్యను లెక్క తేల్చకుండా వారికి ఇచ్చే పెన్షన్ ఏ విధంగా అందిస్తారని, ప్రభుత్వం హామీ ఇచ్చిన 6000 పెన్షన్ అమలు ఏ విధంగా సాధ్యమవుతుందని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇకనైనా ప్రభుత్వం మేలుకొని సమగ్ర కుటుంబ సర్వే పత్రంలో వికలాంగుల వైకల్య రకాన్ని చేర్చి సర్వే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి జిల్లా కోశాధికారి కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**కూకట్పల్లి, నవంబర్,10,(తెలంగాణ వీణ)**

కూకట్పల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన 8 మంది 1) సతీష్ రెడ్డి- అల్లాపూర్ ,2)బి నేహా- కేపిహెచ్బి, 3) అబ్దుల్ సత్తార్- ఓల్డ్ బోయిన్పల్లి, 4) సూరజ్- మూసాపేట్, 5) జరీనా బేగం- ఓల్డ్ బోయిన్పల్లి, 6) ప్రవీణ్ కుమార్- మూసాపేట్, 7) బి లక్ష్మీ- బేగంపేట్ ,8)ఖదీర్ హుస్సేన్- ఓల్డ్ బోయిన్పల్లి, కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు లి4, లక్షల 32,000 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయం లో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, అస్లాం, సునీల్ యాదవ్, రంగారావు, తదితరులు పాల్గొన్నారు











# కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలి

## గొప్ప చరిత్ర గల జిల్లా కరీంనగర్

### కోర్టు సముదాయాల భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే

**కరీంనగర్ లీగల్ తెలంగాణ వీణ**



కోర్టులో కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక ఆరాధ్య అన్నారు.

కరీంనగర్ కోర్టు ఆవరణలో పోస్కో, ఫ్యామిలీ కోర్టు సహా 12 కోర్టులు ఉండే జిల్లా కోర్టు సముదాయాల భవన నిర్మాణానికి, సీతారాంపూర్ రోడ్డులో న్యాయాధికారుల నివాస గృహాల భవనాల నిర్మాణాలకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే ఏడుగురు హైకోర్టు న్యాయమూర్తులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ప్రధాన న్యాయమూర్తి సహా ఇతర న్యాయమూర్తులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి బి.ప్రతిమ స్వాగతం పలికారు. పోలీసులు ప్రధాన్ న్యాయమూర్తికి గౌరవ వందనం సమర్పించారు.

భవన నిర్మాణం స్థలంలో భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే మాట్లాడుతూ కరీంనగర్ కోర్టు భవనం 1956లో ప్రారంభించబడిందని తెలిపారు. హైకోర్టు భవనానికి ఉపయోగించబోయే స్టోన్ కరీంనగర్ జిల్లా నుండి రాబోతుందని తెలిపారు. కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలని అన్నారు. ఇందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు. కరీంనగర్ కోర్ట్ భవనం 18 నెలల్లో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి కృషిచేసిన పూర్వపు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి నవీన్ రావుకు సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ టి.వినోద్ కుమార్, జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి, జస్టిస్ ఎన్.వి శ్రవణ్ కుమార్, జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్, జస్టిస్ పుల్ల కార్తీక్, జస్టిస్ జె.శ్రీనివాసరావు, హైకోర్టు పూర్వపు జడ్జి పి.నవీన్ రావు, కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ టీఎస్ బి. ప్రతిమ, తెలంగాణ బార్ అసోసియేషన్ సభ్యులు లక్షన్ కుమార్, బార్ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పీవీ రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్ పాల్గొన్నారు.





# అక్కంపల్లి, పుట్టంగండి, రిజర్వాయరులో చేపపిల్లల పంపిణి

**పెద్దఅడిశర్లపల్లి నవంబర్ 10 తెలంగాణ వీణ**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేప పిల్లల పెంపకంపై దృష్టి సారించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత అన్నారు. పెద్ద అడిశర్లపల్లి మండలంలోని అక్కంపల్లి రిజర్వాయర్లో ఆరు లక్షల చేప పిల్లలను, పుట్టంగండి రిజర్వాయర్లో 3 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా జిల్లాలో మొత్తం 695 చెరువులు రిజర్వాయర్లు ఉన్నాయన్నారు

జిల్లావ్యాప్తంగా రెండు కోట్ల ఐదు వేల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే వారం పది రోజుల్లో అన్ని చెరువులు రిజర్వాయర్లో వేయడం జరుగుతుందని చెప్పారు. ఏదైనా చిన్న సైజు చేప పిల్లలు వచ్చి ఉంటే వాటిని రిజెక్ట్ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ సింగం లక్ష్మి, జిల్లా మత్స్యశాఖ సూపరిండెంట్ శ్రీనివాస్, ప్రసాద్, మత్స్యశాఖ సిబ్బంది గోపి, రాజేష్, రఘురాం,సిబ్బంది అక్కంపల్లి మాజి చైర్మన్ తాళ్లమల్లయ్య, కార్యదర్శి రామవత్ అమ్మర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# మాలేసియాలో బిస్ నెస్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న రచ్చ లక్ష్మి నర్సింహా రెడ్డి

**తెలంగాణ వీణ అడ్డగూడూర్ మండలం నవంబర్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామ వాసి మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహా రెడ్డి కి మలేషియా లోని కౌలలంపూర్ మలేషియా తెలంగాణ అసోసియేషన్ (ఏమ్ వై టి ఏ) వారు నిర్వహించిన దశాబ్ది వేడుకల లో బిస్ నెస్ ఎక్సలెన్స్ అవార్డు ను మాలేసియా ప్రధాన మంత్రి సలహా దారు చేతుల మీదుగా అందుకున్నారు,ఈ అవార్డు రావడం చాలా సంతోషం గా ఉంది అని లక్ష్మి నర్సింహా రెడ్డి ఆనందం వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న,మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్,బూడిద భిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహా రెడ్డి,గుజ్జ యుగెందర్ రావు, చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరైనారు,ఈ సందర్బంగా నర్సింహా రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.




# నూతన వధువు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ వీణ వలిగొండ మండలం నవంబర్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నూతన వధువు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, సీనియర్ జర్నలిస్టు రాపోలు సుదర్శన్,కొండూరు సాయి,బత్తిని వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# 5000 రూపాయలు ఆర్థిక సాయం అందుచేత

**తెలంగాణ వీణ ఆలేరు మండలం నవంబర్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన వల్లపు పెంటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వార్డు కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్ ,వల్లపు కుమార్, ఆలేటి పాండు, విజయ్, మల్లేష్, గణేష్, శివకుమార్, నరేష్, విక్రమ్, రంజిత్, రాజేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




# బిసినని చెప్పుకునే అర్హత మోదీకి లేదు

## బి సి లీడర్ లింగంగౌడ్

**తెలంగాణ వీణ / నవంబర్ 10మిర్యాలగూడ**

మోడీ దొడ్డిదారిన,దొంగ చాటున రాత్రికి రాత్రే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల నోట్లో మట్టి కొట్టిన ప్రధాని నరేంద్ర మోదీ నేను బీసీ ప్రధానినీ కాబట్టే ఇతర పార్టీల వారు సహించలేకపోతున్నారనడం చాలా సిగ్గుచేటయినా విషయమని,దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అయనకు నేను బీసీని అని చెప్పుకునే అర్హత లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని పోరాటాలు చేస్తుంటే పట్టించుకోని నేనూ బీసీ ప్రధానినీ అని చెప్పుకునే మోదీ ఎవరు పోరాటం చేయకున్నా మాకు రిజర్వేషన్లు కావాలని అడగకున్నా అగ్రవర్ణాలకు 10 రిజర్వేషన్లు కట్టబెట్టారని దుయ్యబట్టారు.నరేంద్ర మోదీ పేరుకే బీసీ అని ఆయన చేసే చర్యలన్ని బీసీ వ్యతిరేక చర్యలేనని అన్నారు నిజంగా నరేంద్ర మోదీ గారు మీకు మీ బిజెపి పార్టీకి బీసీల మీద ప్రేమ ఉంటే వెంటనే బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని సవాల్ విసిరారు నిజంగా అప్పుడు మీరు బిసి ప్రధాని అంటే నమ్ముతారని అన్నారు.ఉదాహరణకు ఈ మధ్య జరిగిన టీచర్ ఉద్యోగ నియామాకాల్లో నల్గొండ జిల్లాలో 843వ ర్యాంక్ వచ్చిన బీసీకి ఉద్యోగం రాలేదు,కానీ 2050వ ర్యాంకు వచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఓసీకి ఉద్యోగం వచ్చింది.రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి.ఇవి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు జరిగిన అన్యాయానికి కొన్నిఉదాహరణలు మాత్రమే మాట్లాడారు.

# గురుకుల పదవ జోనల్ స్థాయి క్రీడ మేళాకు సర్వం సిద్ధం

**తెలంగాణ వీణ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పదవ జోనల్ స్థాయి క్రీడలు బాలుర విభాగంలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు గురుకుల పాఠశాల/కళాశాల రాజాపేట నందు నిర్వహించబడును.ఈ పోటీల్లో ఐదవ జోన్ లో జనగాం,నల్లగొండ,సూర్యపేట, యాదాద్రి భువనగిరి నాలుగు జిల్లాలకు సంబంధించి 13 పాఠశాలలోని ఎంపికైన 1105 మంది క్రీడాకారులు,అథ్లెటిక్స్ తో పాటు తొమ్మిది విభాగాలలో అనగా కబడ్డీ,వాలీబాల్,ఫుట్ బాల్,బాల్ బ్యాడ్మింటన్,హ్యాండ్ బాల్, ఖోఖో, టెన్నికైట్, క్యారమ్స్,చెస్ క్రీడలు నిర్వహింపబడును.ఈ క్రీడలకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు బాధ్యతలను అప్పగించడం జరిగింది.ఈ క్రీడల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జోనల్ ఆఫీసర్ ఎస్ .విద్యా రాణి,డి.సి.ఓ జగదీశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ పి.సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్,పి.డి వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు గురుకుల పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మచ్చ రమేష్,వై స్ చైర్మన్ హేమలత ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎలెచంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ తరగతులు

## ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ గోకారం సభ్యుల ఆధ్వర్యంలో

**తెలంగాణ వీణ వలిగొండ మండలం నవంబర్ 10**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ గోకారం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివారం రోజు శాంతి ,అభివృద్ధి కోసం ప్రపంచ విజ్ఞాన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ యోగ గురువు తుల్జాపూర్ వినోద్ ఎడ్ల మోహన్ రెడ్డి గురుస్వామి ఉదయం తరగతులలో యోగ శిక్షణలలో వేదమంత్రాలు శ్లోకాలు యోగ అభ్యాసం నేర్పించడం జరిగింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుల్జాపూర్ వినోద్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పట్టణాల్లో యోగా యొక్క ప్రాముఖ్యత బాగా పెరిగిపోయింది మన పల్లెలో కూడా పెరగాలని అనేక జిల్లాల్లో ఉచిత యోగ క్యాంపులు నిర్వహిస్తున్నాము యోగతో శారీరక మానసిక ఆధ్యామికలాభాలే కాకుండా ఆ ఇప్పుడున్న అనేక రకాల రోగాలకి యోగ చికిత్స పద్ధతి ద్వారా తగ్గించవచ్చు, యోగతో ఏ రోగం రాకుండా ఒక కవచముల ఆరోగ్యంగా శాంతియుతంగా ఉండడానికి పిల్లలకి చిన్నప్పటి నుంచి మన యొక్క సాంప్రదాయాలను కాపాడుకుంటూ గురు పరబ్రహ్మం ఋషులను అందించినటువంటి విద్యలు విజ్ఞానాన్ని యోగ చిట్కాలను అందరికీ అందేలా చేయడం ప్రపంచాన్ని యోగా అందించి మన భారతదేశం గ్రామ గ్రామాల్లో యోగా టీచర్లు ఉండాలని దాని యొక్క ఉన్నతకి అభివృద్ధి గురించి వివరించారు బోగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అనేక పథకాలు సాధించాలని దానికి శిక్షణ సంస్థ నుండి ఇస్తామని అన్నారు అనంతరం పిల్లలకి సర్టిఫికెట్లు మోడల్స్ అందజేశారు సన్మానించారు ప్రపంచ విజ్ఞాన్ దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో యోగ తెరపిస్ట్ ఆర్ మల్లేశం యోగా శిక్షకులు సరిత ,మనిషా ,మానస సభ్యులు పాల్గొన్నారు.




తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుస్తాం..
సినిమా
11 సోమవారం, నవంబర్ 2024



## గాయనిగా కొత్త అవతారం

నటి శ్రద్ధాదాస్ గాయనిగా అవతారం ఎత్తారు. సూర్య నటించిన ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం 'కంగువా'లో ఆమె ఓ పెప్పీ సాంగ్‌ని ఆలపించారు. 'హోల్డ్ మీ.. హగ్ మీ.. కిస్ మీ.. కిల్ మీ..' అంటూ సాగిన ఈ పాటను రాకేందుమౌళి రాయగా, దేవిశ్రీప్రసాద్ స్వరపరిచారు. సాగర్, దేవిశ్రీలతో కలిసి శ్రద్ధాదాస్ ఆలపించారు.%సూర్య, దిశా పటాని, బాబీడియోల్‌పై ఈ పాటను చిత్రీకరించారు. విడుదలైన కాసేపటికే ఈ పాట మిలియన్ల వ్యూస్ సాధించిందని, దేవిశ్రీ, శ్రద్ధాదాస్, సాగర్‌ల గాత్రం ఈ పాటకు ఆకర్షణగా నిలిచాయని మేకర్స్ తెలిపారు. శివ దర్శకత్వంలో కె.ఈ.జ్ఞానవేల్‌రాజా, వి.వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదల కానున్న విషయం తెలిసిందే.



# డ్యాన్సింగ్ క్వీన్ వచ్చేసింది..

## 'పుష్ప 2' నుంచి శ్రీలీల ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్, ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'పుష్ప ది రూల్'(%ౌబంప్రజూఖ2ఫ్టువ =బశ్రీవ%). ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. రష్మిక మందాన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ తప్ప మిగతా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ స్పెషల్ సాంగ్ షూట్ కూడా అయిపోయినట్లు తెలుస్తుంది.%టాలీవుడ్ నటి శ్రీలీలను ఈ సాంగ్ కోసం తీసుకున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇదే వార్త ఇప్పుడు నిజం అయ్యింది. పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేస్తుంది శ్రీలీల. తాజాగా ఈ మూవీలో శ్రీలీల స్పెషల్ సాంగ్ చేస్తున్నట్లు కొత్త పోస్టర్‌ను వదిలారు మేకర్స్. కిస్సిక్ అనే స్పెషల్ సాంగ్‌లో శ్రీలీల చేయబోతుండగా.. థియేటర్లు దద్దరిల్లిపోవడం గ్యారెంటీ అని తెలుస్తుంది.



## చిరంజీవి వలన నా కెరీర్ నాశనం కాలేదు : హీరో సుమన్

మెగాస్టార్ చిరంజీవి వలనే హీరో సుమన్ కెరీర్ నాశనం అయ్యిందంటూ అప్పట్లో సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. ఈ విషయం పెద్దగా మారి అప్పట్లో సుమన్ ఫ్యాన్స్‌కి, చిరు ఫ్యాన్స్‌కి మధ్య వార్ కూడా నడిచింది.%ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై హీరో సుమన్ క్లారిటీ ఇచ్చాడు. ఫ్యాన్స్ అనవసరంగా మా కోసం కొట్టుకుంటున్నారు. చిరంజీవి వలన నా కెరీర్ నాశనం కాలేదు. మేమందరం చాలా క్లోజ్.. మేం బాగానే ఉంటాం. అప్పుడప్పుడు పార్టీలలో కూడా కలుస్తుంటాం. చిరంజీవి నన్ను ఎదగకుండా తొక్కేశాడు అని వచ్చిన వార్తల్లో అసలు అర్థం లేదని సుమన్ అన్నాడు. యూట్యూబ్‌లో చూసిందే నిజమని నమ్మి ఏదేదో చేయొద్దని అభిమానులను కోరుతున్నాను అంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.



## విడుదల తేదీ ప్రకటించిన వివేక్ అగ్నిహోత్రి 'ది దిల్లీ ఫైల్స్'

'ది కశ్మీర్ ఫైల్స్' సినిమాతో సంచలన దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఈ కశ్మీర్ పండిట్‌ల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం సంచలన విజయం అందుకోవడమే కాకుండా విమర్శల పాలు కూడా అయ్యింది. అయితే ఈ సినిమా అనంతరం వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వచ్చిన మరో చిత్రం ది వాక్సిన్ వార్. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం చాలా రోజుల తర్వాత మరో సినిమాను ప్రకటించాడు వివేక్.%ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ది దిల్లీ ఫైల్స్'. 'ది బెంగాల్ ఛాప్టర్' అనేది ఉపశీర్షిక. ఈ సినిమాను 'ది కశ్మీర్ ఫైల్స్' నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను ఆగష్టు 15న ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయబోతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాపై నెటిజన్లు ప్రాపగండా మూవీ అంటూ కామెంట్లు పెడుతున్నారు. బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎలక్షన్ ప్లాన్ అని కామెంట్లు చేస్తున్నాయి.




## 'శంకర్‌గారితో పనిచేయడం నిజంగా అదృష్టం.

మా కోసం లక్నో వరకూ వచ్చిన అభిమానులకు థ్యాంక్స్. అందరి అంచనాలను మించి 'గేమ్‌చేంజర్' ఉంటుంది.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'గేమ్‌చేంజర్'. శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా టీజర్‌ని శనివారం లక్నోలో విడుదల చేశారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ పై విధంగా మాట్లాడారు. 'మా సంస్థ నుంచి వస్తున్న 50వ చిత్రం ఇది. శంకర్‌గారితో సినిమా చేయాలనేది నా డ్రీమ్.%దానికితోడు రామ్‌చరణ్ కూడా తోడవ్వడం మరింత ఆనందంగా ఉంది.' అని దిల్‌రాజు చెప్పారు. ఇంకా కియారా అద్వానీ, అంజలి, ఎస్.జె.సూర్య కూడా మాట్లాడారు. ఇదిలావుంటే శనివారం విడుదలైన టీజర్ అభిమానుల్ని అలరించేలా ఉంది. పొలిటికల్ యాక్షన్ ఎంటైర్టైనర్‌గా ఈ సినిమా రూపొందినట్టు టీజర్ చెబుతున్నది. 'ఐయామ్ అన్‌ప్రెడిక్టబుల్..' అంటూ రామ్‌చరణ్ ట్కస్టైలిష్‌గా చెప్పిన డైలాగ్‌తో ఈ టీజర్ ముగిసింది. రామ్‌చరణ్ నటనతోపాటు సంభాషణలు, సంగీతం సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు. జనవరి 10న పాన్ ఇండియా స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written